# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



ఎమ్మెల్యే ఆనంద్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

కోట్‌పల్లి, అక్టోబర్ 28: అరవై ఏండ్లుగా పాలించిన కాంగ్రెసోళ్లు చేయని సంక్షేమం, అభివృద్ధిని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలో చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మల్‌శేట్‌పల్లి తండా, కంకణాలపల్లి, కరీంపూర్, నాసన్‌పల్లి, నాసన్‌పల్లి తండా, మోత్కుపల్లి, మద్గుల్ తండా, బార్వాద్ తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



వికారాబాద్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్ కుమారుడు వైభవ్, కూతురు వినూత్న

గతంలో ఏ నాయకులు చేయని అభివృద్ధిని, సంక్షేమాన్ని బీఆర్ఎస్ పార్టీ చేసిందన్నారు. వికారాబాద్‌కు మెడికల్ కాలేజీ, ఆయూష్ దవాఖాన తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. శిథిలావస్థకు చేరిన రైల్వే బ్రిడ్జి నిర్మించేందుకు శంకుస్థాపన చేశామని, ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే అధిక నిధులను వెచ్చించి అద్భుతంగా జిల్లాను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవీ, పార్టీ మండల అధ్యక్షుడు అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌యాదవ్, ఆయా



కోట్‌పల్లి: కరీంపూర్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

గ్రామాల సర్పంచులు చంద్రకళ, పద్మనాగిరెడ్డి, పాండు రంగా రెడ్డి, కవిత, మల్లయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సతీమణి సబితా ఆనంద్ ప్రచారం..

**వికారాబాద్:** బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నాయని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత తెలిపారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడ కాలనీల్లో ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఆమె వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, గోపాల్, పుష్పలతారెడ్డి, అనంత్‌రెడ్డి, నవీన్‌కుమార్, సురేశ్, కిరణ్‌పటేల్, కృష్ణారెడ్డి, ప్రవళిక, పావని, నాయకులు విజయ్‌కుమార్, మల్లేశం, సుభాష్, అనంత్‌రెడ్డి, షఫీ, షకీల్ పాల్గొన్నారు.



వికారాబాద్: ప్రచారం చేస్తున్న డాక్టర్ సబితాఆనంద్

# మీ దీవెన ఉండాలె..

- అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- కాంగ్రెస్, బీజేపీ మాటలను నమ్మరాదు
- తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి





తాండూరు: అవ్వా మీ దీవెన ఉండాలె అంటూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న రోహిత్‌రెడ్డి , ఎన్నికల ప్రచారంలో రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి

తాండూరు, అక్టోబర్ 28: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నదని తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీప, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వీణ స్థానిక నేతలతో కలిసి పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్లు తెలిపారు. తాండూరు పట్టణ అభివృద్ధి పనులకు రూ.1191.86 కోట్లు, తాండూరు మండలంలో అభివృద్ధి పనులకు రూ. 236.14 కోట్లు, యాలాల మండలంలో అభివృద్ధి పనులకు 97.77 కోట్లు, బషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు 68.18 కోట్లు, పెద్దేముల్ మండలం అభివృద్ధి పనులకు రూ.78.54 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మళ్లీ గెలిపిస్తే.. అందరూ గర్వపడేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ అసత్య మాటలను ప్రజలు నమ్మరాదని సూచించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పింఛన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కౌన్సిలర్లు, ప్రజలు ఉన్నారు.

# సంక్షేమానికి ఓటెయ్యండి

ఎమ్మెల్యే కాలె యాదయ్య



కారు గుర్తుకు ఓటువేయమంటున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట,అక్టోబర్28: మండలంలోని కొజ్జవనంపల్లి, కద్చుర్ల, మీనాపల్లి కలాన్, అర్కతల, యావపూర్ గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే బీఆర్ఎస్ పార్టీకి మరోమారు ఓటువేసి తనను ఆశీర్వదించాలని కోరారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో లేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణలో అమలవుతున్నాయని గుర్తుజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, పీఏసీఎస్ రాంరెడ్డి, ఎంపీటీసీ ఫోరం దయాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, సర్పంచులు రత్నం, బల్వంత్‌రెడ్డి, పద్మా రామచంద్రయ్య, పర్మయ్య, మాణిక్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిష్టయ్య, పార్టీ నేతలు మల్లారెడ్డి, ఆసిరెడ్డిగారి రంగారెడ్డి, ప్రభాకర్, న్యాలం ప్రకాశం, తల్లారి కుమార్, రవికాంత్, ఖదీర్, ఆనంద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లింగంపల్లి రంగారెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఊరురా జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

బషీరాబాద్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు, మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినివిఠల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే నివాసంలో మహిళలు, యువకులతో సమావేశం అయ్యారు. తాండూరు అభివృద్ధికి అహర్నిషలు కష్టపడుతున్న మీ ఎమ్మెల్యేను మరోసారి ఆశీర్వదిస్తే ఇంతకు మించిన అభివృద్ధిని చేసి చూపిస్తారని తెలిపారు.

**పెద్దేముల్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక నాయ కులు, కార్యకర్తలతో కలిసి నూతనంగా బీఆర్ఎస్ ప్రచార పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేశ్‌రెడ్డి, కిషన్ రావు, డీవై నర్సింహులు, బల్వంత్ రెడ్డి, రంగయ్య, మన్నాన్‌పల్లి, మహ మ్మద్ షబ్లి, ఉపేం దర్, వెంకట్రామ్ రెడ్డి,సత్తార్ ఖాన్,బచ్చమ్మ,శ్రీనివాస్ గౌడ్, నర్సిం హులు గౌడ్,రమేష్ గౌడ్, డీవై ప్రసాద్, మామిళ్ల వెంకట్, దర్మీది వెంకటయ్య, నర్సింహులు, శేఖర్, అశోక్ గౌడ్,బంగ్ల రఘు,బ్యాగరి వెంకటయ్య, వెంకట్,రవి కిరణ్, నర్సింహా, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ధారూరు:** వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండా నేనని మండల ఎన్నికల ఇన్‌చార్జిలు కమాల్ రెడ్డి, వడ్ల నందులు పేర్కొ న్నారు. శనివారం మండల పరిధిలోని పలుగ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్తా, వైస్ ఎంపీపీ విజ య్‌కుమార్, రైతు బంధు అధ్య క్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రవీందర్ నాయక్, హఫీజ్, రాములు, బీంసేన్ చారి, పర మేశ్, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింహు లు, రవి, వెంకటయ్య, బాబ్యా నాయక్, వెంకట య్యా, రాజు, దేవేందర్, రాంచందర్, రాములు, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

తేది:28-10-2023

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన Sri Dilip Siyang S/o Khiva Ram Chowdary, R/o Sojat fali, Rajasthan State గారు తొండాపల్లి గ్రామ శివారు, పరిగి మండలం, వికారాబాద్ జిల్లాలో సర్వే నెం. 88/A3/1లో వైశాల్యం ఎ.01-03గుం.లు వ్యవసాయ భూమి కొనుగోలు నిమిత్తం ఈ భూమికి సదరు పట్టాదారు మరియు స్వాధీనదారుడైన శ్రీ పొట్టిగారి రాజ్‌కుమార్ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి, తొండాపల్లి గ్రామవాసి ద్వారా తేది: 01-10-2023 రోజు భూమి విక్రయ ఒప్పంద పత్రం వ్రాసుకొని పెద్ద మొత్తంలో ముందస్తు బయానాగా డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమికి హద్దులు : **తూర్పు:** శ్రవణ్ కుమార్ రెడ్డి భూమి, **పడమర:** గోవర్ధన్ రెడ్డి భూమి, **ఉత్తరం:** తిమ్మారెడ్డి భూమి, **దక్షిణం:** 100 ఫీట్ల రోడ్, ఇట్టి భూమిలో హద్దులలో గాని ఎవ్వరికైనా ఆక్షేపణలు, హక్కు బుక్తాలు ఉన్నా, వారసత్వం, స్వాధీనత, జప్తు, తనఖా, ఇంకా ఏదేని క్లయిమ్ గల వారు లేదా ఎవరేని వ్యక్తి ప్రకటన వెలువడిన రోజు నుండి (7) ఏడు రోజులలోగా దిగువ తెలిపిన కార్యాలయం చిరునామాలోని దిగవ సంతకందారుకు అన్ని సరైన డాక్యుమెంట్ల కాపీలతో అట్టి విషయాన్ని లిఖిత పూర్వకంగా దాఖలు చేయవలసిందిగా విజ్ఞప్తి. లేనియెడల ఎట్టి క్లెయిమ్స్ లేవని సదరు అమ్మకందారుడు నిజమైన, సరైన అమ్మకందారునిగా భావించి తదుపరి జరిగే రిజిస్ట్రేషన్‌కు నా క్లయింట్ ఉపక్రమించగలరని, ఆ తర్వాత వచ్చే ఎలాంటి క్లెయిమ్స్ గాని, ఆక్షేపణలు గాని అంగీకరించబడవని తెలియజేయనైనది.

**B. ANJAIAH** B.Com., LL.B (Osm)
Advocate & Notary
Appointed by Govt. of T.S., Opp. New Court Complex, SHADNAGAR
RangaReddy Dist.,Cell No. 9848376749